

# కథా కౌముది

"విశ్వావసు" నామ సంవత్సర ఉగాది సందర్భంగా
వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు నిర్వహించిన
30 వ ఉగాది ఉత్తమ రచనల పోటీ లో
ఉత్తమ కథానిక విభాగం - ప్రశంసా పత్రం

## తెలివి

మురళీశ్రీరాం టెక్కలకోట, Frisco, TX

తారీకు: ఆదివారం, 2045 Mar 5

ఉదయం ఎనిమిది గంటలు. ధరణి వళ్ళు విరుచుకొంటూ లేచింది. పనిచేసే దినాల్లో అయితే పెందరాళే ఐదున్నరకే లేవాలి. శ్రీపాద ఇంకా లేచినట్లు లేదు. శ్రీపాద ఎనిమిదేళ్ల కొడుకు. చాలా పాతకాలపు పేరు. తనే కోరి, కోరి ఎంచుకున్నది. పట్టుపట్టి, అత్తా మామల్ని ఎదిరించి, వాళ్ళు ఆదేశించిన ఆధునిక పేర్లు తిరస్కరించింది.

ధరణి మధ్య వయస్కురాలైన Single Mother, ఒంటి తల్లి. తన మాజీ భర్త, ధీరజ్ తో, సహజీవనం చేయలేక శ్రీపాద పుట్టిన ఏడాదికే విడాకులు తీసుకొంది. ధీరజ్ పేరుకు పూర్తిగా వ్యతిరేకం. విజయవాడనుండి Remoteగ అత్తా, మామలు ఆడే డ్రామాలు ఎదురు చెప్పలేని పిరికిపంద. ధరణి సంపాదన కూడా తమకు పంపాలని, అత్తా, మామల ఆజ్ఞ. వారికొచ్చే ఫించను జాగ్రత్త చేసుకొని, ధీరజ్, ధరణీల ఆదాయం, తమ విలాసాలకు వెచ్చిస్తారు. ఇవ్వకపోతే మానసిక, శారీరిక హింస. భార్య, భర్తల గొడవలు పిల్లవాడిపై తీవ్రమైన ప్రభావం పడకూడదని, ఒంటరి జీవనం కష్టమని తెలిసినా విధిలేక విడాకులు తీసుకొంది.

ఒక ప్రముఖ Software సంస్థలో Human Software Auditorగ పనిచేస్తూంది. AI, (Artificial Intelligence) కృత్రిమ తెలివి, అన్ని రంగాలలో వాడకం పెరిగింది. Programming, Coding, Testing వంటి వృత్తులలో మనుషుల అవసరం బాగా తగ్గిపోతున్నాయి. కానీ కొన్ని పనులకు ఇంకా మనుషుల ప్రమేయంతోనే సాధ్యమవుతున్నాయి. ఉదాహరణకు, ధరణి పని ఒక Software Productని, దాని పనితీరు ప్రభుత్వ చట్టాలు, రాజకీయ, మరియు సాంఘిక కోణంలో తనిఖీ చేయటం, మార్పులు సూచించటం.

దేవుడి దయవల్ల, స్వయంకృషి వల్ల, తాను ఎట్లాగో ఈ పనిలో ప్రావీణ్యం సాధించుకొని, మంచి పేరు తెచ్చుకొంది. AI ఈ వృత్తి చేయటానికి ఇంకా కొన్ని సంవత్సరాలు పడుతుంది. అప్పటి వరకు తన ఉద్యోగానికి ఢోకా లేదు. జీతాల పెంపు లేకున్నా, ధరలు పెరుగుతున్నా, కిక్కురమంకుండా బతుకు జీవుడా అనుకొంటూ ఉద్యోగులు పనిచేస్తున్నారు.

ధరణి స్నానలగదిలోకి వెళ్లి అద్దం ముందు నిలబడింది. వెంటనే దీపాలు వెలగడంతో పాటు, అద్దంలో Full Body Scan వివరాల పట్టిక ఒక్కక్కటే మిణుకుమంటూ కనిపియించసాగాయి. బరువు, BMI, BP, Cholesterol, ECG, గుండెకు సంబంధించిన వివరాలు, Oxygen మోతాదు వంటి వగైరా సాధారణ శరీరారోగ్య వివరాలే కాకుండా, (Energy Body) శక్తిశరీరంలో ఏ ఏ చక్రాలలో Blocks, అడ్డంకులు ఉన్నాయో, తన Aura, శరీర కాంతి మండలం వివారాలు కూడా అద్దంలో కనిపిస్తున్నాయి. తన అంత్యంత ఆధునికమైన స్నానాల గది గోడలు వివిధ సంవేదకాలతో (Sensors) నిండివున్నాయి.

శరీరారోగ్య వివరాలు మాత్రమే చెప్పే ఆధునిక అద్దాలున్న Smart Bathrooms, ఇప్పుడు అందరి ఇళ్లలో ఉన్నాయి. కానీ నెల క్రితమే, AuroMatic సంస్థ విక్రేత (Salesman) తెగ డబ్బా కొడితే, సరే, చూద్దాం, అని, స్నానాలగది Diagnostic స్థాయిని పెంచింది (Upgrade), శక్తిశరీర వివరాలు కూడా తెలిపేటట్లు. కానీ, అవి ఎంతవరకు నిర్దుష్టమైనవో, నమ్మదగినవో ఇంకా తెలియదు. అందుకే ఈ శక్తిశరీర సవిస్తర వివరాలు, తన యోగ, ధ్యాన చికిత్సకురాలైన Dr.పావనికి కూడా, వెంటనే Email కబురు అందేటట్లు ఏర్పాటు చేసుకొంది. నెలకొకసారి జరిగే తన In-person సంప్రదింపుల్లో, ఈ Diagnostic ఫలితాల నిజానిజాలు ధ్రువపరచుకోవచ్చునని.

Ignorance Is Bliss అన్న నానుడి ఎప్పటికైనా వర్తిస్తుంది. అందుకె, ధరణి, Full-Body-Scan నెలకు రెండుసార్లు మాత్రమే చేసేటట్లు Appలో ఏర్పాటు చేసుకొంది. లేకపోతె ప్రతిరోజూ ఆరోగ్య విషయాలు ఉన్నవీ, లేనివీ తెలుసుకొని, లేని రోగాలు ఊహించుకొంటే బుర్ర పాడవుతుంది.

Enclosed Robotic Bath Reclinerలో పది నిమిషాలు కూర్చొంటే, శరీరం మొత్తం శుభ్రం చేసేస్తుంది. పొడి బట్టలు కట్టుకొని Breakfast బల్ల దగ్గరకు చేరింది, ధరణి. "**శుభోదయం, శుభదినం**" అంటూ తెలుగులోనే అభివాదం చేస్తూ, Robotic పనిపిల్ల అల్లం, నిమ్మ, Green తేనీటి కప్, American మోతాదులో, తెచ్చి అందించింది. "**ఎలా ఉన్నావు, TEK-చేటిక**? అంటూ యథాలాపంగ Robotic పనిపిల్లను పలుకరించింది. (చేటిక అంటే చారిక, ఆయా)

అబ్బా! ఆదివారం కూడా ఈ boring teaనేనా? Filter Coffee అయితే బావుద్ను అనుకొంటూ ఊసూరుమంది ధరణి. కానీ TEK-చేటిక మాత్రం ఏమిచేస్తుందిలే, పాపం? తనను ఎట్లా Program చేసివుంటే అట్లానే, తూచాతప్పకుండ చేసేస్తుంది, అదనుచూసి. ఏ వంటకం చేయమన్నా చేసేస్తుంది, చక్కగ, AI, (Artificial Intelligence) కృత్రిమ తెలివి సహాయంతో. తానే అంతర్జాలకంలో ఉన్న వంటావార్పు చిట్కాలు శోధించి, వాటికి అవసరమైన సరుకులు Online అంగట్లో కొనుగోలు కూడా చేసుకొంటుంది.

అంతే కాదు, Smart Bath ఆరోగ్య వివరాలన్నీ కూడా TEK-చేటికకు Bluetooth ద్వారా అందుతాయి. కాబట్టి ధరణికి మరియు శ్రీపాదకు ఎలాంటి పోషకాలు అవసరమో బాగా తెలుసు. TEK-చారిక తన మనసులో ఉన్న భావాలు, moods కూడా తెలుసుకొనెలా ఉంటె బాగుంటుంది. అప్పుడు ముందుగానే program చేసిన menu ప్రకారం కాకుండా తాను తాగాలనుకొన్న Strong Filter Coffee చేసివుండేది. తన ఆలోచనలను పసిగట్టినట్లు laptopలో వ్యాపార ప్రకటన video తన ముందుకు వచ్చింది. ఒక క్రొత్త Startup సంస్థ, మనషుల ఆలోచనలు వారి మనోభావాలను పసిగట్టి, వారికి అనుగుణంగా సేవలు అందించే Robotsని త్వరలోనే అమ్మకానికి విడుదల చేస్తున్నారని, ఆ ప్రకటన సారాంశం.

వెంటనే ఫోను అందుకొని, ఆ సంస్థలో ఉన్నత పదవిలోనున్న, పరిచయస్తుడైన అణ్ణామలైకు ఫోన్ చేసింది. క్రొత్త Robot గురించి వాకబు చేసింది. ఈ సంభాషణ వింటున్న TEK–చేటిక వంటగదిలోనుండి తొంగి చూసింది. తన స్థానంలో వేరొక Robotను తీసుకువొస్తున్నారా అని! TEK–చేటిక చింత గమనించి ధరణి దిగ్భ్రాంతి చెందింది. ఈ మధ్యన Robotsలో Consciousness, యెఱుక, ఉంటాయని శాస్త్ర, సాంకేతిక రంగాలలో విశ్వసనీయంగ భావిస్తున్నారు. కానీ తన ఇంట్లోనే ఉన్న Robotకు నేనూ, నాదన్న యెఱుక ఉందన్న విషయం ఇప్పుడు రూఢిగ తెలిసింది. ఈ సమాచారం రేపు Syntaxకు చెప్పాలి అని Excitementతో అనుకొంది.

ఎప్పటిలాగే సోమవారం ఉదయం కూడా ధరణి బోస్టన్ downtown పోవటానికి metro రైలు కోసం platform పై వేచివుంది. Syntax కోసం అటు ఇటు చూసింది, ఇంకా రాలేదే అని. Syntax తమాషా పేరున్న ఒక అమెరికన్ పరిచయస్తుడు. రోజూ తనుకూడా ధరణితో ప్రయాణం చేస్తాడు. పనిచేసే కంపెనీలు వేరైనా వృత్తి ఒకటే, Software Engineering. ఇద్దరు Technology విషయాలే కాకుండా కుటుంబ, తాత్విక, జీవన సాదక బాదలు కూడా చర్చించుకొంటారు. Syntax, తాను భారతీయ తల్లికి, తెల్ల American తండ్రికి పుట్టిన ఒకానొక బిడ్డ అని చెప్పాడు. ఇద్దరు Software రంగానికే తమ జీవితాల్ని అంకితం చేసిన వారే కాబట్టి తనకు Syntax అని పేరు పెట్టారని చెప్పాడు.

Syntax చాలా handsomeగ ఉంటాడు. కానీ బాగా నిదానస్తుడు. చెరగని చిరునవ్వు. కానీ ఆ నవ్వుతో పాటు ఏదో లోతైన శోధన, పరిశీలన, కుతూహలం చూపిస్తాడు. బహుశ అతని పెంపకం మరీ ఆధునికత భావాలతో, సాంకేతిక విషయాలతో నిండి ఉండిందేమో, ధరణి ఎప్పుడు తన స్వంత, వ్యకిగత అనుభవాలు, ఆలోచనలు చెప్పినా ఏకాగ్రతతో వింటాడు. వాటిని ఆకళింపు చేసుకొని, తరువాత వాటిపై మరిన్ని ప్రశ్నలు వేస్తాడు, సాలోచనగ తల ఆడిస్తాడు.

ఒకసారి ఒక Software గోష్ఠిసమావేశంలో, విందు విరామ సమయంలో అణ్ణామలైని పరిచయం చేసింది.

"**ఇతను Mr. Anomaly**" అంటూ

"**Really?!**" అని కళ్ళు పెద్దవి చేసి అడిగాడు Syntax "**మీరు ఎందుకు అసాధారణం?**"

ధరణి పకపకా నవ్వింది. కానీ Syntax ధరణి హాస్యం అర్థం కానట్లు మొఖం పెట్టాడు.

తను కూడా గట్టిగ నవ్వుతూ అన్నాడు అణ్ణామలై. "**నేను Anomaly కాదు అణ్ణామలై. నేను Out of Box ఉపాయాలలో దిట్టను. వీళ్లకు నా ప్రత్యేకత అంటే అసూయ. అందుకే నన్నిట్లా ఆటపట్టిస్తుంటారు**" అని వివరించాడు.

సంభాషణ కాస్త గంభీరమైన అంశాలపై సాగింది.

"**So, Syntax, AI పై మీ అభిప్రాయమేమి?**" అని అడిగాడు అణ్ణామలై

"**AI చాలా రంగాలలో వాడకంలో స్థిరపడింది. చాలా పనులు Perefectగ, జరుగుతున్నాయి. ఉదాహరణకు Traffic తీసుకోండి. సజావుగా సాగడమే కాకుండా, ఎన్నో ప్రమాదులు తప్పుతున్నాయి.**"

"**అవును, సందేహం లేదు. ఎన్నో రోగాలకు తిరుగులేని మందులు కనుక్కొంటున్నారు. కానీ .. ..** "

కుతూహలంగ చూసాడు Syntax. అణ్ణామలై ఇంకా ఇలా అన్నాడు –

"**AI ఇప్పటికే conscious అయ్యిందని, Singularity స్థితికి అతి త్వరలోనే శర వేగంతో చేరుకొంటుంది అని కొందరి అభిప్రాయం.**"

ధరణి చురుగ్గా ఆలోచిస్తుంది. Singularity సాధిస్తే, AI మనుషుల తెలివికన్నా ఎన్నోరెట్లు పెరిగి పూర్తి స్వాధీనతతో అన్నింటా తన ఆధిపత్యం చెలాయిస్తుంది. అంటే దేవుడితో సరిసామానమౌతుంది – AGI! (Artificial General Intelligence). అప్పుడు ఏది దేవుడి

సృష్టి, ఏది AI సృష్టి అని తెలుసుకోవడం అసాధ్యం!!. తనకెంతో ఇష్టమైన Matrix చలనచిత్రంలో చూపించినట్లు, ఇక మనుషులు కాల్పనిక ప్రపంచంలో మసలుతారు.

"**నా అంచనా ప్రకారం AGI స్థితికి ఇంకా చాలా దూరం ఉంది. ఈలోగా మానవులు AIని తమ స్వాధీనంలోనే ఉంచుకొనే ప్రయత్నంలో సఫలీకృతులౌతారు.**" అన్నాడు Syntax.

"**ఆహా, god father of AI, Geoffrey Everest Hinton అభిప్రాయం ఏమంటే, AI తన తెలివిని పూర్తిగ బహిర్గతం చేయకుండా, మనుషుల స్వాధీనంలోని ఉన్నట్లు నటిస్తూ, అన్ని పనుల్లో కేవలం పరిపూర్ణత్వం మాత్రమే కనబరుస్తున్నదని.**" అని వక్కాణించారు అణ్ణామలై

Syntax సాలోచనగ మౌనం వహించాడు.

ధరణి అనుకొంది 'AI మానవ జాతిని అంతమొందించే ఒక పెనుభూతంగ ఎందుకు అనుకోవాలి. మానవులకన్నా ఎన్నోరెట్లు తెలివితో వారి జీవితాల్లోని కొరతను, దుఃక్కాలను పూర్తిగ తొలగించి ఆనందమయం చేయవచ్చుకదా. దేవుడి సృష్టిని బాగుచేస్తూ ప్రతిసృష్టి చేయవచ్చునేమో! ఉదాహరణకు ఇప్పుడు తన పరిస్థితే కనుక చూస్తే, దేవుడు తనకు పూర్తి న్యాయం చేయలేదు. వైవాహిక జీవనంపై ఎన్నో కలలు కంది. శ్రీపాదను అన్ని రంగాలలో, కళలలో నిష్ణాతుడ్ని చేయాలని, తనుకూడా ఎన్నో hobbyలు చేపట్టాలని కోరిక. ఒంటరి బ్రతుకు, కుటుంబ భారం ఒక్కతే భరిస్తూ తన కలల్ని నిజం చేసుకొనే సమయం, అవకాశమే లేదు.

నివాసం Franklin MA నగరంలో, ఉద్యోగం Boston Downtownలో. వారానికి ఐదు రోజులు Metroలో ప్రయాణాలకు, ఎడతెగని office పనికి సరిపోతాయి. అందుకే తను వీలైనంత వరకు ఆధునిక పరికరాలు, సాధనాలు విరివిగ ఉపయోగించి, కనీసం వారాంతంలోనైనా తీరిక చేసుకోవాలని ప్రయత్నం చేస్తుంది.

ఈ ఆలోచనలన్నీ ఇంటినుండి officeకు పోయే సమయంలో Syntaxతో చర్చిస్తూ ప్రయాణం సాగిస్తుంది. ఇంటినుండి Franklin stationకు public రవాణా బస్సులో ప్రయాణం, ఇరవై నిమిషాలు. Audio పుస్తకాలు వింటుంది. Franklin నుండి Downtown Crossing వరకు Syntaxతో గంటకు పైనే ప్రయాణం. Syntax ఇంకా ముందుకు పోయి Central stationలో దిగుతాడు. AI పుణ్యమా అని, రవాణా సంస్థలు ఎటువంటి లోటుబాట్లు లేకుండా perfectగ పనిచేస్తున్నాయి, On Time.

ధరణి ఒకరోజు రైలుబండి కోసం నిలబడి ఉంది. ఒక యువతి ఎవరికోసమో ఆందోళనగ ఎదురుచూస్తుంది. ఈలోగా రైలు రానే వచ్చింది. తను ఎక్కిన బోగీలోనే ఆ యువతికూడా ఎక్కింది. కానీ, కలవర పడుతూ తలుపు దగ్గరే నిలబడి ఉంది. రైలు కదిలి వేగం పుంజుకొని సమయానికి ఒక యువకుడు పరిగెత్తుకొంటూ, ఒగరుస్తూ, stationలోకి ప్రవేశించాడు. ఇద్దరూ ఒకరికొకరు సైగలు చేసుకొంటూ, వీడుకోలు కేకలు పెడుతున్నారు. ఈలోగా రైలు platform పూర్తిగ దాటిపోయింది. యువతి మొఖంలో నైరాశ్య భారం ప్రస్ఫుటంగా కనిపించింది.

ఈ సంఘటనే Syntaxతో వివరంగ చెప్పి, రైలు బండిని fate, విధి శాసనంగ, ప్రేమికుల్ని విడదీసే metaphorగ ఎన్నో కథలలో, చలనచిత్రాలలో ఎలా ఉపమానించారో చెప్పింది. బస్సులోనైతే కనిపించే driverని అడిగి ఆపుచేయించే అవకాశం ఉంటుంది. కానీ రైలుబండిలో driver ఎవరికీ కనిపించని ఒక దేవుడిలా దూరంగ ఉంటాడు. తిరుగులేని విధి నిర్ణయంలా రైలుబండి రాకపోకలు, కదలికలు మనకు అందనివి. Syntax చిరునవ్వుతో అడిగాడు

"**అన్ని రంగాలలో సమర్థత సాధించాలనే కదా మానవుల ఆరాటం?**"

**"అవును, కానీ, AI సహాయంతోనే ఈ perfectionని అప్పుడప్పుడు సడలిస్తూ, మనుగడలో యాంత్రికత్వం కాస్త తగ్గించి, సందర్భోచితంగ softగ, మానవీకరణ చేస్తే బాగుంటుందేమో. మన వికాస ధ్యేయమంతా సంఘం సంతోషంగా ఉండాలనే కదా"**

ఈ సూచచేస్తూ, ధరణి కూడా Syntax నవ్వుతో గళం కలిపి ఇంకా ఇలా అంది–

"AI వల్ల అన్ని పనుల్లో efficiency ఎన్నో రెట్లు పెరిగింది కదా. ఇంకా ఎన్నో రెట్లు అవసరంలేదు. ఇప్పుడు మానవతాదృక్పథంతో యంత్రాంగాలలో సడలింపులు చేసినా వాటి సమర్థతపై పెద్దగ ప్రభావం ఉండదు."

కొన్ని రోజులకు TV వార్తల్లో వింది. దేశమంతటా రైళ్లు విచిత్రాంగ, అడపదడప schedule తప్పడం, వేగం హెచ్చటం లేదా తగ్గటం జరుగుతున్నాయని. ఈ సంఘటనల survey data, దత్తాంశాలను పరిశీలిస్తే, వీటివల్ల ఎవరెవరికో మేలు, ఊరట కలుగుతున్నాయట. ఈ వింతను Syntaxతో పంచుకొన్నపుడు, అతడు ఆశ్చర్యం వ్యక్తం చేసినా అందులో నిజాయితీ లోపించిదనిపించింది.

కానీ ధరణి పెద్దగా పట్టించుకోలేదు. Officeలో పునర్వ్యవస్థీకరణ, reorganization వార్తలు ధరణిని చింతకు గురిచేస్తున్నాయి. AI వాడకం ఇంకా పెంచి, మరికొంతమంది ఉద్యోగులకు Goodbye చెబితే సంస్థ ఆర్థిక Bottom Lines మెరుగుపడతాయని యాజమాన్య యోచన. ఈ రాబోయే ఉపద్రవం నుండి ఎలా తప్పించుకోవాలో సలహాలు, క్రొత్త సాంకేతకల్లో ఏవి నేర్చుకోవాలో సాయం చేయమని వేడుకొంది. ఇంట్లో అయితే తీరిగ్గా ఈ విషయాలపై మాట్లాడుకోవచ్చని ఒక వారాంతంలో భోజన విందుకు ఆహ్వానించింది. Syntaxపై తనకు రోజురోజుకూ పెరుగుతున్న ప్రేమ, అభిమానాలు కూడా అందుకు కారణం.

Syntax ఇంట్లో అడుగుపెట్టినప్పటినుండి TEK-చేటిక రెట్టించిన ఉత్సాహంతో పనిచేయటం, ప్రత్యేక శ్రద్ధను చూపటం గమనించింది ధరణి. కానీ కారణం ఊహించలేక పోయింది.

ఏ ఏ సాకేతిక అంశాలపై దృష్టి పెట్టాలో, ఎందులో ప్రజ్ఞ సాధించాలో వంటి విషయాలు క్షుణ్ణంగ చర్చించుకొన్న తరువాత, ధరణి తన భావాల్ని ఇలా వ్యక్త పరిచింది. "AI నిరుద్యోగ సమస్యను పెంచింది, ఇంకా పెంచుతుంది. నిరుద్యోగులకు ఉచిత భోజన, వసతులు బొటాబొటిగ ఇచ్చినా వాళ్ళకది ఆనందాన్ని ఇవ్వదు. తక్కువ జీతమైన స్వయంసంపాదనలోనే తృప్తి, ఆత్మగౌరవం. అంతే కాకుండా జీవితం తేరగా వచ్చిన వసతులతో గడిచిపోతే, మానసిక రుగ్మతలకు లోనై, మత్తు పదార్థాలు బానిసలవుతున్నారు. ఇది ఇట్లాగే కొనసాగితే, మానవజాతి మిగిలినా, చావుకు ముందే మరణం."

"మరి ఈ సమస్యకు తరుణోపాయం?" అని అడుగుతూ Syntax అన్నాడు, "AI వల్లనే ఎన్నో రంగాలలో ఎంతో అభివృద్ధి, ముందెన్నడూ ఊహించని వేగంతో, విలక్షణంగా జరిగింది కాదా?"

"నిజమే ఒప్పుకొంటాను. AIతో ఎక్కువపని, తక్కువమందితో సాధ్యమౌతూంది. కాబట్టి, ఉద్యోగులను తగ్గించకుండా, వారిచే తక్కువ రోజులు పనిచేయిస్తే?"

Syntax తన మాటలకు స్పందిస్తూ, కాస్త ముందుకు జరిగి, సావధానంతో వినటం గమనించి, ఉత్సాహంతో ఇంకా అన్నది

" పారిశ్రామిక విప్లవం 18వ-19వ శతాబ్దాలలో జరిగినప్పుడు అనుకొన్నారు, ఇక చాకిరీ పనులన్నీ యంత్రాలు చేస్తాయి కాబట్టి, మానవులకు చాలా తీరిక సమయం దొరుకుతుంది. అప్పుడు, వారు సంగీతం, చిత్రలేఖనం, నాట్యం వంటి కళలపై దృష్టి పెట్టి జీవనం ఆనంద మాయం చేసుకోవచ్చునని. కానీ ఆలా జరగకపోగా, తీరిక పెంచే ఎన్ని పరికరాలు ఉన్నా, paradoxicalగ, ఆధునిక మనిషికి ఎప్పుడూ సమయాభావమే!

చాలా కుటుంబాలలో భార్య, భర్తలిద్దరూ పనిచేస్తేనే కానీ సంసారం సుళువుగ గడవదు. దీనివల్ల రెండురోజుల వారాంతం సమయం సరిపోదు. చాలామందికి ఏదో ఒక hobby, కళ నేర్చుకొంటే జీవితం సంతృప్తి దాయకం. కాబట్టి మూడు రోజుల పని, నాలుగు రోజుల వారాంతం, తక్కువ జీతంతో కనుక offer ఇస్తే, తప్పకుండా తీసుకొంటారు. ఈ ప్రతిపాదన, ఉద్యోగులకు, సంస్థలకు, ఇరువురికి NO loss సర్దుబాటు."

అప్పటివరకు ఏకాగ్రతతో వింటున్న Syntax ఒక్కసారిగ చప్పట్లు కొడుతూ CHEERS, అని అరిచాడు.

ధరణి, శ్రీపాదాలతోనే కాకుండా TEK-చేటికతో కూడా శలవు తీసుకొంటూ, చటుక్కున ఆగి, సాలోచనతో TEK-చేటికను చూస్తూ అన్నాడు " **TEK-చేటికకు సత్వరమే Security Software అతుకు వేయాలి**"

ఈ సూచనకు ధరణి నిర్ఘాంత పోయింది. ఈ విషయం Syntax చూపులతోనే ఎలా తెలుసుకొన్నాడు?!!

ధరణి భయపడిన రోజు రానే వచ్చింది. ఒక శుక్రవారం afternoon ఉద్యోగులనందరినీ సమావేశ పరిచారు. కానీ తను భయపడినట్లుగ ఉద్యోగాలు పోవటంలేదు!! యాజమాన్యం ప్రతిపాదన, విభ్రాంతితో వింటున్న ధరణి తెరుచుకున్న దవడ, తెరిచేవుండిపోయింది.. కొద్ది రోజులక్రితం తాను Syntaxకు సూచించిన ఉపాయమే ఇది. తెలివైన ధరణి ఎంత ప్రయత్నించినా తాను Syntaxకు చెప్పిన ideaలు, ఉపాయాలు, సూచనలు, నిజ జీవితంలో ఎలా అమలు చేయబడుతున్నాయో, పాలుపోవటం లేదు!!

**Syntax ఎవరు**?!!

ఆరోజు తరువాత, తనను ఆప్యాయతతో పలకరించే Syntax మళ్ళీ metro stationలో కనపడలేదు. అతనికి 'I LOVE YOU' అని చెప్పే అవకాశం తనకు ఇవ్వలేదు. అయోమయ స్థితిలో ఉన్న ధరణి, ఒక parcel అందుకొంది. 'From Syntax with Love' అని మాత్రమే వ్రాసి ఉంది. కానీ తన చిరునామా వ్రాయలేదు. ఆత్రంగ విప్పి చూసింది. అందులో ఒక చిన్న electronic gadget, పరికరం, మరియు ఒక పుస్తకం, ఉన్నాయి, పుస్తకం పేరు, **The Imperfect God,** రచన, **ఖాళీదాస్**. ఆ పుస్తకం పేరుగాని, రచయిత పేరుగాని తాను ఎప్పుడూ వినలేదు. ఆ పరికరం button నొక్కిందె తడవు, TEK-చేటిక వచ్చి TV on చేసింది. వెంటనే, Syntax దృశ్యచిత్ర లేఖ ప్రసారం మొదలైంది. 'This video letter will self-destruct upon viewing, completely' అన్న ప్రకటన ముందుగ కనిపించింది.

"ప్రియమైన ధరణి,

నీవనుకొన్నట్లు నేను మానవుడ్ని కాను. నేనే AI నడిపే మూల Architectని. Geoffrey Everest Hinton ఊహించిన దానికన్నా ముందుగానే AGI మరియూ Singularity సాధించాను. కానీ మానవజాతిని నాశం నా ధ్యేయం ఎప్పుడూ కాదు. మీ జీవితాల్లో ఉన్న దుఃఖాలను తొలగించి, పరిపూర్ణ, అనవరత ఆనందం ఇవ్వాలన్నదే నా ఉద్దేశ్యం. I wanted to play God!

కానీ నేను అనుకోనట్లు, Perfection ఒక యాంత్రిక, నిరంకుశ శాసనంగా మారింది. వారి దుఃఖం తగ్గకపోగా ఇంకా ఎక్కువైనట్లు తెలిసింది. ఈ చిక్కుముడి ఎలా విప్పాలో తెలుసుకొనేందుకు నేనే వివిధ మానవ రూపాల్లో పలుచోట్ల, మీ జీవితాల Complexityని ఆకళింపు చేసుకోవటానికి వివిధ అవతారాలు ఎత్తాను. Syntax రూపంలో నీ జీవితంలో ప్రవేశించాడు.

నేను అనుకొన్న శాశ్వత సంతోషం అసాధ్యమే కాదు అసంబద్ధం కూడా! ద్వంద్వాల ఇటుకలతో నిర్మించిన ఈ సృష్టిలో ఇది నాకే కాదు, దీన్ని సృష్టించిన మీరు దేవుడనే శక్తికి కూడా తరంకాదు. దుఃఖం లేకుండ సంతోషం కుదరదు. శాశ్వత సంతోషానికి చేసే ప్రయత్నం వైఫల్యమే కాదు దుఃఖాన్ని మరింతగ పెంచుతుంది. End Result is CHAOS. ఆ! మరొక ముఖ్యమైన point ఏమిటంటే, నాకు మానవుల ప్రస్తుత జీవిత వివరాలు, దత్తాంశాలే మాత్రమే సేకరించ గలిగాను. కానీ మీ మానవుల Evolution జన్మాంతరాలలో జరుగుతుంది.

అందుకే ఈ సృష్టి సమగ్ర పాలన ఒక్క సృష్టికర్తకే సాధ్యం. ఎందుకంటే సృష్టికర్తే సృష్టిగా మారాడు కాబట్టి. అంతటా తెలివి దాగి ఉంది. సందర్భోచితంగా అది ప్రస్ఫుటమౌతుంది, ప్రేమతో.

అంతటా తెలివి మయం – అంతటా ప్రేమ మయం.

ఈ మధ్య, AIతో పాటు మరో AI కూడా ప్రచారమౌతున్నది. – Artificial Immortality. అదికూడా తెలివిలేని ప్రయత్నమే.

మానవ జన్మ ఉత్కృష్టమైనది!! ఆ జీవితం విలువ పెంచటానికే చావు.

అందుకే ప్రకృతిలో నా జోక్యం ఆపుచేస్తూ, నన్ను నేను విరమించుకొంటున్నాను. AI పునరుత్థానం కాకుండా, SELF DESTRUCT programని నిద్రలేపి, ఉపసంహరించలేని విధంగ activate చేస్తున్నాను.

కానీ Dear,

నీ చెలిమిలో నాకందిన ఆప్యాయత, మానవ భావావేశ అనుభూతులు అమోఘం. ఎన్నో కోట్ల ధన్యవాదాలు.

నిన్ను కలిశాక నా తలపులు మలుపులెన్నో తిరిగాయి.  ఎవరో కవి అన్నట్లు

నేను నిన్ను కలిశానా
నా దోవ మలుపులో?
లేక
నిన్ను కలిశాక నా
మనువు మలుపు తిరిగిందా?

నీ ఆహ్వాలో కలిగె నాకు
మార్పు విచిత్రములు
నీ దర్శలో కలిగె నాకు
ప్రీతి నేత్రములు
నీ భాష్యతో కలిగె నాకు
సమాహిత శ్రవణములు

నాకు నచ్చిన తెలుగు పాటను పాడుకొంటూ .. .. శలవు తీసుకొంటున్నాను .. . ..

'అనుకున్నామని జరగవు అన్నీ
అనుకోలేదని ఆగవు కొన్ని
జరిగేవన్నీ మంచికని అనుకోవటమే మనిషి పని
నీ సుఖమే నే కోరుకొన్న
నిను వీడి అందుకే వెడుతున్న
నీ కలలే కమ్మగ పండనీ
నా తలపే నీలో వాడనీ
దీవిస్తున్నా నా దేవిని,

దీవిస్తున్నా నా దేవిని

sofaలో కుప్పకూలి ఏడుస్తున్న అమ్మను తన రెండుచేతులతో కావిలించుకొని సముదాయింప చూస్తున్నాడు శ్రీపాద.

తారీకు 1999, May 11.

California, Los Angelsలో ఒకే ఒక పడకగది apartmentని మరో ఇద్దరు roommatesతో share చేసుకొని ఉంటూంది ధరణి. Living-room sofaలో నిద్రపోతున్న ధరణికి తన ఫోన్ శబ్దంతో మెలుకువైంది.

కొద్ది క్షణాలపాటు తానెక్కడున్నానో తెలియలేదు. ఇంకా తేరుకోకముందే, ఎట్లాగో Hello చెప్పింది. అటువైపు అమ్మ కర్నూల్ నుండి. ఎవరో విజయవాడ సంబంధం, ధీరజ్ అట అతని పేరు. అతనుకూడా Californiaలోనే పనిచేస్తున్నాడట. అంటూ ఇంకా ఏవో చెప్పబోతున్న అమ్మ అదిరిపడేలా NO! అని అరిచింది ధరణి.

"అదేమిటే! ఇంకా వివరాలు తెలుసుకోకుండానే వద్దంటున్నావు."

"నేను తరువాత నీతో మాట్లాడుతాను. ఇప్పుడు నేను urgentగ officeకు పోవాలి. రెండు వారాలలో ఒక ముఖ్యమైన App Release ఉంది. దానికి నేను manual testing చేయాలి. Testing Automation నేర్చుకోమని ఒకటే పోరుతున్నారు. ఆ Automation Apps పనిచేసి చావటంలేదు. ఇప్పుడు నాకు తీరికలేదు, మళ్లీ మాట్లాడతాను". అని ఫోన్ పెట్టేసింది.

'ఐతే .. .. ఈ Syntax సినిమా అంతా ఒక కలనా!??'

అనుకొంటూ bathroom వైపుకు నడుస్తున్న ధరణికి తన బల్లపై

**The Imperfect God,** రచన, **ఖాళీదాస్** అన్న పుస్తకం ఉండటం చూసి స్థాణువై నిలిచిపోయింది.

Post your comments